# నాకు మూడు నీకు రెండు



డా॥ ఎం. హరికిషన్

కర్నూలు జిల్లా జానపద కథలు

# నాకు మూడు నీకు రెండు



డా॥ ఎం. హరికిషన్

## కర్నూలు బుక్ ట్రస్ట్

# నాకు మూడు నీకు రెండు


కర్నూలు బుక్ ట్రస్ట్

2008.



<u>ప్రతులకు</u>

**డా॥ ఎం. హరి కిషన్**

45/205-1,

టీచర్స్ కాలనీ,

కర్నూలు.

సెల్: 94410 32212



ముఖచిత్రం: ఎస్. సత్యం

కవర్ డిజైన్, డి.టి.పి: టి. సాయిబాబా, కర్నూలు


## Also by the same Writer

1. మాయమ్మ రాచ్చసి
2. నయాఫత్వా
3. నేనూ మా అమ్మ
4. మూడు అబద్దాలు
5. ఒక చల్లని మేఘం

<u>సంపాదకత్వం</u>

6. కర్నూలు కథ

<u>బాల సాహిత్యం</u>

7. బింగురు బిళ్ళ
8. కిర్రు కిర్రు లొడప్పా
9. నల్లకుక్క
10. ఒకటి తిందునా.... రెండు తిందునా....
11. నలుగురు మూర్ఖులు
12. నక్కబావ - పిల్లి బావ
13. కోటకొండ మొనగాడు
14. బొమ్మలతో సామెతలు
15. చిన్నారి గేయాలు
16. జానపద గేయాల

వెల : **50/-** రూపాయలు.

# కృతజ్ఞతలు

ఇవన్నీ పిల్లలకెంతో ఇష్టమైన జానపద కథలు. మా పాఠశాలలో వీటి బెబ్తా వుంటే పిల్లలు మైమరచిపోయి వింటా వుంటారు. చెప్పిన కథనే మరలా మరలా 'సార్... సార్... ఇంకొక్కసారి చెప్పు సార్...' అని అడిగి అడిగి చెప్పించుకుంటా వుంటారు. కానీ దురదృష్టమేమిటంటే ఇవి ఇప్పటికే చాలి వరకు కాలగర్భంలో కలసిపోయాయి. వీటిని వెలికి తీసి పదిలపరచడమే మా ధ్యేయం. ఆ కృషిలో భాగంగా వెలువరిస్తున్న పుస్తకమిది.

"నెయ్యీ పులగం, రాయి... బండ... మావూరి కొండ, శ్రావణ భాద్రపదాలు" అనే కథలను మాకందించిన శ్రీమతి **కె. రాజ్యలక్ష్మి** గారికి...

"నవాబు–దర్జీ" కథను అందించి మా కథాసమయం మిత్రుడు **టి. వెంకటేష్** కి....

మిగతా కథలనందించి మా పూడిచెర్ల గ్రామంలోని చిన్నారులు **విజయకుమారి, తిరుమల, సుజాత, అనురాధలకు**...

ఈ పుస్తకంలోని కథలకు అందమైన బొమ్మలు గీసిచ్చిన ప్రియమిత్రుడు **లక్ష్మణ్** (కర్నూలు) కి...

ప్రతి క్షణం నాకండగా నిలుస్తూ సహాయ సహకారాలందిస్తున్న మా కర్నూలు **"కథాసమయం"** మిత్రులకు...

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. ముత్యాల హారం | : | 6 |
| 2. రాయి... బండ... మావూరి కొండ | : | 13 |
| 3. పిచిక కథ | : | 16 |
| 4. శ్రావణ భాద్రపదాలు | : | 21 |
| 5. నాకు మూడు – నీకు రెండు | : | 25 |
| 6. నవాబు – దర్జీ | : | 28 |
| 7. కోటకొండ మొనగాడు | : | 31 |
| 8. కొండముచ్చు పెళ్ళాం | : | 36 |
| 9. పురుములయ్య – మెరుపులమ్మ | : | 44 |

# ముత్యాలహారం

**ఒ**కూర్లో ఒక బాపనాయన వుండేటోడు. ఆయనకి పెండ్లయి పన్నెండేళ్ళయినా పిల్లలు పుట్టలేదు. దాంతో ఒకరోజు గుడికిపోయి... గుడంతా శుభ్రంగా తుడిచి... దీపం పెట్టి... "సామీ... సామీ... చిన్నప్పటి నుండీ ప్రతిరోజూ నీకు పూజలు చేస్తా... దీపం పెడ్తా వున్నాను. ఐనా నాకు ఒక్కరంటే ఒక్కరిని గూడా ఇయ్యలేదు. ఇంక ఎందుకు నేను బతకడం" అని కత్తి



తీసుకోని కసుక్కున పొడుచుకోబోయినాడు.

అది చూసి దేవుడు టక్కున ప్రత్యక్షమయి "అరెరే... ఎందుకట్లా ప్రాణాలు తీసుకుంటున్నావ్. ఇదిగో ఈ పండు తీస్కోని నీ పెండ్లానికియ్యి... నీ కోరిక తీరుతుంది" అని చెప్పినాడు.

ఆ బాపనాయన సంతోషంగా ఆ పండును తీస్కోనిపోయి పెండ్లాని కిచ్చినాడు.

డా॥ ఎం. హరి కిషన్

దేవుడు చెప్పినట్లే తొమ్మిది నెలలు దాటగానే ఆమెకో అందమయిన ఆడపిల్ల పుట్టింది. ఆ పిల్ల నెమ్మదిగా ఆడతా పాడతా పెరిగి పెద్దకాసాగింది. ఆ పిల్లది అట్లాంటిట్లాంటి అందంగాదు. చక్కగ చందమామ లెక్కుంటాది. చిదిమి దీపం పెట్టుకోవచ్చు. వూర్లో ఎవరి నోట విన్నా ఆ పిల్ల అందం గురించిన మాటలే...

ఆ వూరికో రాజున్నాడు. ఆయన చాలా మంచోడు. ప్రజలని అవసరానికి ఆదుకుంటా చక్కగా చూసుకునేటోడు. ఒకరోజు మారువేషమేసుకోని వూర్లో తిరుగుతావుంటే ఈ పిల్ల కనబడింది. ఆమెది చూడచక్కనయిన అందం గదా... దాంతో "అబ్బ... ఎంత ముచ్చటగుందీ పిల్ల... చేసుకుంటే ఇట్లాంటి పిల్లనే చేసుకోవాల'' అనుకున్నాడు. దాంతో రోజూ మారువేషమేసుకోనొచ్చి వాళ్ళింటికాడ కూచోని ఆమాటా ఈమాటా మాట్లాడ్తా... మాట్లాడ్తా... నెమ్మదిగా ఆపిల్లతో పరిచయం పెంచుకున్నాడు.

ఆ రాజుకు అంతకు ముందే పెండ్లయింది. ఆమె చానా చెడ్డది. అది కావాల... ఇది కావాల... అని రాజును ఎప్పుడూ సతాయిస్తా... బాధపెడతా వుండేది. రోజూ రాజు బైటకి పోతావుంటే చూసి "ఎక్కడికబ్బా నా మొగుడు ఒక్కరోజు గూడా వదలకుండా రోజూ పొద్దునబోయి మళ్ళా రాత్రికి వస్తావున్నాడు. ఏంది కథ" అనుకోని చెలికత్తెను విషయం కనుక్కోని రమ్మని పంపిచ్చింది. ఆమె రాజెంబడే కనబడకుండా దాచిపెట్టుకోని... దాచిపెట్టుకోని పోయి ఈ పిల్లతో ముచ్చటలాడతావుంటే చూసి వురుక్కుంటా... వురుక్కుంటా వచ్చి రాణికి చూసిందంతా చెప్పింది.

ఓహో... అదా సంగతనుకోని ఆమె రాత్రికి రాత్రి కొంతమంది సైనికులకు అడిగినంత బంగారమిచ్చి ఆమెను ఎత్తుకోని రమ్మనింది. వాళ్ళు సరేనని రాణి

చెప్పినట్లే మట్టసంగా పడుకున్నదాన్ని పడుకున్నట్లు మత్తు మందిచ్చి ఎత్తుకోనొచ్చినారు.

రాణి ఒక పెద్ద గుంత తవ్విచ్చి ఆ పిల్లను దాంట్లో పూడ్చిపెట్టి వారం రోజుల తర్వాత తీసి చూస్తే ఇంగేముంది... ఆ పిల్ల ఎట్లాగున్నది అట్లాగే వుంది గానీ సావలేదు. దాంతో రాణి "ఇదేందబ్బా ఇది సావలేదు" అని ఆచ్చర్యపోయి ఆపిల్ల మెడకు ఒక పెద్ద బండకట్టి చెరువులోకి దొబ్బేసింది. వారం రోజుల తర్వాత పోయి చూస్తే ఇంగేముంది.... ఆ పిల్ల ఎట్లాగున్నది అట్లాగే వుంది గానీ సావలేదు. దాంతో రాణి ఇదేందబ్బా ఇదింకా సావలేదు అని ఆచ్చర్యపోయి కట్టెల మీద కట్టెలు ఒక పెద్దకుప్పచేసి అంటిచ్చి ఆ పిల్లను ఆ మంటల్లోకి దొబ్బేసింది. కట్టెలన్నీ అంటుకోని బూడిదయి పోయినాక



చూస్తే ఇంగేముంది. ఆ పిల్ల ఎట్లాగున్నది అట్లాగే వుంది గానీ సావలేదు. దాంతో రాణి "దీని ప్రాణాలు దీని దగ్గర లేనట్టున్నాయి. అందుకే సావడం లేదు. దీన్నిట్లా చంపడం కష్టమ''నుకోని వదిలేసింది.

ఆ పిల్ల అట్లా పోవడం ఆలస్యం చెలికత్తెను పిలిచి "నువ్వు ఎట్లాగయినా సరే ఆ పిల్లతో బాగా స్నేహం చేసి

దాని ప్రాణాలు ఎక్కడున్నాయో కనుక్కోని రాపో" అని పంపించింది. ఆ చెలికత్తె అట్లాగేనని నెమ్మదిగా ఆ బాపనోళ్ళపిల్లతో స్నేహం మొదలుపెట్టింది. అట్లా కొన్నిరోజులు పోయేసరికి వాళ్ళ మధ్య స్నేహం బాగా పెరిగింది.

ఒకరోజు ఆ చెలికత్తె ఆ మాటా ఈ మాటా మాట్లాడ్తా... మాట్లాడ్తా "నా ప్రాణాలు ఈ వూరవతలి మఱ్ఱిచెట్టు తొఱ్ఱలోని చిలకలో వున్నాయి. మరి నీవెక్కడ వున్నాయి" అనడిగింది. దానివన్నీ దొంగమాటలని తెలీని ఆ పిల్ల "ఏమోబ్బా... నాకు తెలీదు ఎక్కడున్నాయో" అనింది. దానికా చెలికత్తె "నువ్వు కావాలనే అబద్ధం చెబుతున్నావ్. ఇదేనా స్నేహమంటే... ఒకరి రహస్యాలు ఒకరు చెప్పుకోవాలి గానీ దాచిపెడ్తే ఎట్లా" అనింది. దాంతో ఆ పిల్ల "లేదు... లేదు... నాకు నిజంగానే తెలీదు... నాకో వారం రోజులు సమయమివ్వు... మా నాయన్నడిగి కనుక్కుంటా" అనింది.

ఆపిల్ల ఇంటికి పోతానే వాళ్ళ నాయనతో "నాయనా... నాయనా... నా ప్రాణాలు ఎక్కడున్నాయి" అనడిగింది. దానికా బాపనాయన 'నీ ప్రాణాలతో నీకేమి ఇప్పుడంత అవసరం" అంటూ ఏమీ చెప్పలేదు. స్నేహితురాలితో ఒక వారం లోపల కనుక్కోని వస్తానని చెప్పింది గదా... దాంతో... చెప్తావా... చెప్పవా... అంటా అన్నం నీళ్ళు మానేసి మొండికెత్తింది. రోజు రోజుకీ తిండిలేక ఆ పిల్ల చిక్కిపోతావుంటే చూసి తట్టుకోలేక ఆఖరికి వాళ్ళనాయన "మనూరికి అవతల ఏడు మైళ్ళ దూరంలో తూర్పుదిక్కున ఒక పెద్ద చెరువుంది. దాని మధ్యలో ఎప్పటికీ వాడిపోని ఒక పెద్ద తామరపువ్వుంది. ఆ పువ్వు మధ్యలో ఒక ముత్యాలహారముంది. దాంట్లో నీ ప్రాణముంది" అని చెప్పినాడు. దాంతో ఆ పిల్ల తర్వాతరోజు సంబరంగా వురుక్కుంటా.. వురుక్కుంటా... పోయి ఆ చెలికత్తెకు అంతా చెప్పేసింది. వెంటనే ఆ దొంగసచ్చినేది రాణికి అంతా చెప్పేసింది. రాణి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రాత్రికి రాత్రి ఎవరికీ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=401**